టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 08 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 210 పేజీలు 09 వెల : 6/-

ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డిఎ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రా ష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఆర్టిసి ఉద్యోగులకు 2.5 శాతం డిఏను చెల్లిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిఎ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ సంస్థపై రూ.3.6 కోట్లు అదనపు భారం పడుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. దాదా పు రూ.5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ప్రయాణం చేసినట్లు మంత్రి వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయా ణం చేస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తి డి పెరిగి వారు నిరంతరం శ్రమిస్తున్నారని మం త్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగిందని అన్నారు. మహిళా సమైక్య సంఘాలతో బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన ఆ బస్సులు నడిపించి తద్వారా మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించి తొలి విడతగా 150 బస్సులను ఆర్టీసికి అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు

మిగతా 9లో..

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు..

5లో..

అసెంబ్లీకి వస్తా.. కాంగ్రెస్‌ను ఎండగడతా

- వారికి చాలా సమయం ఇచ్చాం
- హామీలు నెరవేరుస్తారని చూశాం.. ఏమీ చేయకపోగా అసత్య ప్రచారం చేస్తున్నారు
- ఏప్రిల్ 27న వరంగల్‌లో బహిరంగ సభ.. 10 లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు
- పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'కాంగ్రెస్ పార్టీకి చాలా సమయం ఇచ్చాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఓపికగా ఎదురుచూశాం. కానీ, కాంగ్రెస్ సర్కారు ఏమీ చేయకపోగా.. రైతులు, ప్రజలకు ఇబ్బంది కలిగించే అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోపించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తానే స్వయంగా పాల్గొని ప్రభుత్వ తీరును ఎండగడతానని వెల్లడించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రక్షణ కవచమని 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి రుజువైందని చెప్పారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ నేతలతో కేసీఆర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో కేటీఆర్, హరీశ్ సహా పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. వచ్చే నెలలో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 25 ఏళ్ల వేడుకలు, వరంగల్‌లో భారీ బహిరంగ సభ, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంతో పాటు దేశంలో వర్తమాన రాజకీయ పరిస్థితులపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ఆశ పెట్టిన గ్యారెంటీలను నమ్మి గెలిపించిన ప్రజలు.. ఇప్పుడు ఆ పార్టీ నిజస్వరూపం తెలుసుకున్నారని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎసకు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దామని, ఆ తర్వాత బీసీల పక్షాన

మిగతా 9లో..

దక్షిణాదిపై బీజేపీ ప్రతీకారం

నియోజకవర్గాల పునర్విభజనను అందుకు ఆయుధంగా వాడుతోంది

- ఏం చేసినా దక్షిణాదిలో కమలం పార్టీ జీరోనే
- గుజరాత్ మోడల్‌కు కాలం చెల్లింది
- తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం : ఇండియా టుడే కాంక్లేవ్‌లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ లేదని, అందుకే ఆ రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకుంటున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. గుజరాత్ నమూనాకు కాలం చెల్లిందని, తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శమని స్పష్టం చేశారు. శుక్రవారం నాడిక్కడ ఇండియా టుడే కాంక్లేవ్‌లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి మాట్లా డారు. "గుజరాత్ నమూనాలో ఏ విధమైన సంక్షేమం లేదు. ఏమైనా అభివృద్ధి ఉందనుకుంటే అదీ లేదు. మోడీ ప్రధాని అయిన తర్వాత గుజరాత్ మార్కెటింగ్‌కు ఎవరైనా అంబాసిడర్ ఉన్నారా? లేరా? మోడీనే సొంతంగా గుజరాత్ కోసం ఉన్నారు. మోడీ ఈ దేశానికి ప్రధాని. ప్రధానమంత్రి హౌదాలో.. దేశంలో ఏమూలకైనా పెట్టుబడులు వస్తే వాటికి ఆయన మద్దతు ఇవ్వడం లేదు. ఎవరైనా దేశానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తే గుజరాత్ కు వెళ్లి పెట్టుబడులు పెట్టమని చెబుతున్నారు. ఇదేం పద్ధతి..?" అని ప్రశ్నించారు. "మాది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన నమూనా. ఈ మూడు మా ప్రాధాన్యాంశాలు. మేం అహ్మదాబాద్, ముంబయి, బెంగళూర్, ఢిల్లీతో పోటీ పడడం లేదు. మేం న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీ పడాలనుకుంటున్నాం. మా తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీ పడలేరు" అని అన్నారు. "అందుకే మేం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నాం. 30 వేల ఎకరాల్లో అద్భుతమైన నగరం నిర్మించే పని ప్రారంభించాం. ఐదేండ్ల తర్వాత వచ్చి చూడండి. ప్రపంచంలో అత్యుత్తమ నగరం నిర్మించబోతున్నాం. గుజరాత్‌లో అటువంటి నగరం ఎక్కడైనా ఉందా..? కోవిడ్ సమయంలో ఔషధాలు ఎక్కడ తయారయ్యాయి. మూడో వంతు ఔషధాలు మేం సరఫరా చేశాం. దేశంలోని 35 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతు న్నాయి. ఐటీ గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అహ్మదాబాద్‌లో ఐటీ ఏం ఉంది" అని ప్రశ్నించారు. "హైదరాబాద్ ఇప్పుడు ప్రారంభమైంది కాదు. కులీ కుతుబ్ షాహీ నుంచి ప్రారంభమైంది. కులీ కుతుబ్ షా తరువాత నిజాం సర్కార్, తరువాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తరువాత మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి.. అలా ఆ తరువాత ఇప్పుడు నేను ఉన్నా. 450 ఏండ్లకుపైగా చరిత్ర తెలంగాణ, హైదరాబాద్‌కు ఉంది. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా? సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు కట్టారా..? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏండ్ల నుంచే ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కొనసాగింది. మీరు హైదరాబాద్ రండి.. ప్రపంచంలోనే అత్యుత్తమమైన గాజులు, ముత్యాలు చార్మినార్ వద్ద దొరుకుతాయి. ఇప్పుడు డాలర్ల మార్పిడి చేస్తున్నాం. 400 ఏండ్ల క్రితమే అక్కడ నగదు మార్పిడి ఉంది. ప్రపంచంలోని ఎక్కడి నగదు (నోట్) తీసుకువచ్చినా అక్కడ మార్చుకోవచ్చు" అని అన్నారు. "మోడీ గిఫ్ట్ సిటీని తీసుకెళ్లారు. గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెట్టేవారికి ఎన్నో ప్రత్యేక అవకాశాలు, రాయితీలు ఇచ్చారు. నిబంధనలు అతిక్రమించి గిఫ్ట్ సిటీలో ప్రయోజనాలు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు ఎందుకు ఇవ్వరు? గిఫ్ట్ సిటీలో యూనివర్సిటీ, పరిశ్రమ ఏ పెట్టుబడి వచ్చినా లాభాలు ఆయా దేశాలకు తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. ఆ లాభాలు ఇతర రాష్ట్రాలకు ఎందుకు పంచరు? హైదరాబాద్‌కు ఆ అవకాశం ఎందుకు ఇవ్వరు? అని ప్రశ్నించారు.

మిగతా 9లో..

12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- 27 వరకు సాగనున్న సభలు నోటిఫికేషన్ జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తొలి రోజు ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఇదిలావుండగా గురువారం రాత్రి జరిగిన మంత్రి వర్గ సమావేశంలో బడ్జెట్ సమావేశాలను ఈ నెల 12 నుంచి 27 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 12న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమై 13న సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఆ మరుసటి రోజు 14న హోలీ పండుగ సెలవు దినం కావడంతో ఈ నెల 15 శనివారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయా, లేక శని, ఆదివారాలు సెలవు దినాలు మినహాయించి సోమవారం 17 నుంచి నిరవధికంగా జరుగుతాయా అనేడి తెలియాల్సి ఉంది.

ఎస్ఎల్‌బీసీలో కార్మికుల కోసం అన్వేషణ

- సిస్మాలజీ బృందం పరీక్షలు
- టన్నెల్‌లోకి బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్ క్యాడవర్ శునకాలు
- మట్టి పడి టీబీఎం యంత్రం ధ్వంసం
- అందులోనే 8 మంది చిక్కుకున్నట్టు అనుమానాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్14వ రోజుకు చేరింది. రెస్క్యూ బృందాలు ఆపరేషన్ 'డి'ని అమలు చేస్తున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికుల అన్వేషణకు శుక్రవారం ఉదయం 7.15 నిమిషా లకు క్యాడ్‌వార్ డాగ్స్ బృందం వెళ్లింది. ఎన్‌డీఆర్ఎఫ్ బృందం 110 మందిని తీసుకొని లోకో ట్రైన్ టన్నెల్‌లోకి వెళ్లింది. పర్యవేక్షణకు డోగ్రా రెజిమెంట్ ఆర్మీ కమాండెంట్ పరీక్షిత్ మెహ్రో, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డా.హర్షిత్ వెళ్లారు. బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌కు చెందిన క్యాడవర్ శునకాలను టన్నెల్ లోపలికి తీసుకెళ్లారు. 15 ఫీట్ల లోపల ఉన్నా.. మృతదేహాలను గుర్తించడం వీటి ప్రత్యేకత అని అధికారులు చెబుతున్నారు. ఇవి కేరళ వాయనాడ్ వరద సమయంలో చిక్కుకున్న వారిని, బురదలో కూరుకున్న మృతదేహాలను పసిగట్టడంలో కీలక పాత్ర పోషించాయి. అక్కడి పరిస్థితులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ బాదావత్ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నారు. ఉబికి వస్తున్న నీరు, పేరుకుపోతున్న బురదతో కార్మికుల ఆనవాళ్ల గుర్తింపు సవాలుగా మారింది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రెటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ శుక్రవారం టన్నెల్‌ను సందర్శించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి అర్విందర్‌కుమార్ టన్నెల్‌కు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులను వివరించారు. సిస్మాలజీ బృందం పరీక్షల ద్వారా టన్నెల్ లోపల 13.6 కిలోమీటర్ల ప్రాంతంలో టీబీఎంపై రాళ్లు, మట్టి పడి యంత్రం ధ్వంసమైందని అధికారులు తెలిపారు. అందులోనే 8 మంది చిక్కుకుపోయుంటారని వివరించారు. సిస్మాలజీ అధికారుల బృందం దోమలపెంట రేంజ్‌లోని తాటిగుండాల సెక్షన్ పరిధిలోని కుడ్తిపెంట ప్రాంతంలో భూ అంతర్గత పరిస్థితిని అంచనా వేసి పరీక్షలు నిర్వహించింది. దీని ఆధారంగా తదుపరి సహాయక చర్యలు కొనసాగించనున్నారు. నలుగురు సభ్యులతో కూడిన అన్వీ రోబోటిక్ నిపుణుల బృందం టన్నెల్‌లోకి వెళ్లింది. రోబోటిక్ నిపుణులతోపాటు ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ కూడా లోపలకు వెళ్లారు. సొరంగంలో కనిపించకుండా పోయిన వారిని క్యాడవర్ శునకాలు గుర్తించే పనిలో ఉన్నాయి. ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్, రోబోటిక్ నిపుణులు టన్నెల్‌లో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శుక్రవారం రోబోటిక్ సహాయంతో మరింత ముందుకు కదిలారు. టన్నెల్ లోపల బ్యాటరీ సమస్య ఉందని, రోజ్‌కట్టర్ అవసరం అని సమాచారం అందించిన వెంటనే లోకో మోటార్‌లో అధికారులు లోపలికి పంపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-03-2025

మంగల్ పహాడ్‌లో చెరువుల కబ్జాపై సబ్ కలెక్టర్‌కు పిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామంలో ఉన్న రెండు చెరువులు కబ్జాకు గురయ్యాయని, కబ్జాకు గురైన చెరువుల్లో యదేచ్ఛగా వ్యవసాయం చేసుకొంటున్నారని, అక్రమంగా చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు,ఎడపల్లి తహసీల్దార్ తోపాటు ఇరిగేషన్ అధికారులకు గ్రామస్తులు, గంగపుత్ర మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పిర్యాదు చేసారు. తమ గ్రామంలోని 70ఎకరాలకుపైగా విస్తీర్ణంలో ఉన్న రాయికుంట చెరువును, 40ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న కొత్త కుంట చెరువును గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి యదేచ్ఛగా వ్యవసాయం చేసుకొంటున్నారని,గతంలో ఈ చెరువులు గొలుసు కట్టు చెరువులుగా ఉండేవని పిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పుడు వాటి ఆనావాళ్ళు కూడా లేవని, గతంలో సైతం చెరువుల కబ్జాపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు చేశామని తెలిపారు.వీటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి గ్రామ చెరువులను, భూములను, వీటిపైనే జీవనాదారమైన గంగపుత్రులను కాపాడాలని సబ్ కలెక్టర్ ను కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో సంఘం అధ్యక్షులు గంగారాం,ఉపాధ్యక్షులు రాజు,కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రాములు, క్యాషియర్ సాయిలు,బాబన్న,రాజు, పోశెట్టి,సాయిలు,తదితరులు ఉన్నారు.

ఎడపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో ఎడపల్లి బిఆరెస్ ఆధ్వర్యంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమెర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆరెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు ఈవేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని మంగల్పాడ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు శ్రీరాంలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి బోధన్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆయురారోగ్యాలతో జీవించాలని, నియోజక అబివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీందర్ గౌడ్,బాబర్,మెహబూబ్, నాగెందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సాయన్న,షేక్ జావీద్ బాబా,హైమద్ ఖాన్ వనజ నాగరాజు,భూంపాక రాజు, ఆకుల శ్రీనివాస్, ఇస్తారి, ముత్తెన్న,ఆకులసురేష్, సురేష్ గౌడ్, ఎంబరాజేశ్వర్,గడ్డం శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్,నిజాం, సాయన్న ,ముస్తాక్, సాదిక్,రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు సిద్ధంగా ఉండాలి

డి ఆర్ డి ఓ సాయ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాబోయే విద్యా సంవత్సరానికి స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు అందరూ సిద్ధంగా ఉండాలని, అందుకోసం ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని డి ఆర్‌డిఓ సాయ గౌడ్ అన్నారు. రెండు రోజులుగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మహిళా టైలర్ లకు మార్గనిర్దేశం చేశారు.గత సంవత్సరం మహిళలు విజయవంతంగా యూనిఫాం కుట్టించి సకాలంలో స్కూలలకు పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ సంవత్సరంలో కూడా అన్ని స్కూల్ విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారానే కుట్టించడం జరుగుతుందని,అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్,డీపీఎం సాయిలు,సంధ్యారాణి,ఏపీఎం రాజేందర్,రిసోర్స్ పర్సన్ మాధవి, పద్మ, సుజాత, మంజుల, మాధవి అన్ని మండలాల మహిళా టైలర్ లు పాల్గొన్నారు.

రహస్యంగా విడుదల చేసిన గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిజిస్టార్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/డిచ్పల్లి

నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలో గల తెలంగాణ యూనివర్సిటీలో రహస్యంగా విడుదల చేసిన గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ నియామక నోటిఫికేషన్ రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ కు వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురాం, అంజలి మాట్లాడుతూ గతనెల 24వ తేదీన వెలువడ్డ అతిథి అధ్యాపకుల ప్రకటన లోప భూయిష్టంగా ఉందన్నారు. ఈ ప్రకటన క్విడ్ ప్రో కో స్కాం జరిగినట్లుగా అనుమానాలకు తావు ఇస్తోందన్నారు. యూనివర్సిటీలోని తెలుగు, ఇంగ్లీష్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, సోషల్ వర్క్ విభాగాలకు కలిపి మొత్తంగా 5 ఖాళీలకు గాను నోటి ఫికేషన్ ను యూనివర్సిటీ రిజిస్టర్ పేరు మీదుగా విడుదల చేశారన్నారు. కానీ అందులోని వివరాలు సరిగ్గా లేకపోవడం, అంటే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తున్నారు, ఎక్కడ విడుదల చేస్తున్నారు, ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి, విద్యార్వతలు ఏమేం ఉండాలి, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ, ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి, ఎప్పుడు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు లాంటి అనేక రకాల సమాచారం లేకపోవడంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు చేయకపోవడం, చాలా జాగ్రత్తగా గోప్యంగా ఉంచడంతో పాటు యూనివర్సిటీ అధికారుల సంబంధిత వ్యక్తులు ఎవరైతే ఉంటారో వారికి మాత్రమే తెలిసే విధంగా ఈ నిరుద్యోగుల భర్తీ ప్రకటనను విడుదల చేయడం గమనార్హం. అదేవిధంగా ఇప్పటికే కొన్ని విభాగాల వాక్ ఇన్ ఇంటర్వ్యూలో పూర్తి కావడం, ఇది పూర్తిగా నాకు ఇది నీకు అది అనే చందంలో విడుదల చేసి భర్తీ ప్రక్రియ పూర్తి చేసినట్లు కనబడుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గోప్యంగా విడుదల చేసిన నిరుద్యోగ ప్రకటనను రద్దుచేసి మరల అన్ని వివరాలతో కూడిన కొత్త ఉద్యోగ భర్తీ ప్రకటనను ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనిపక్షంలో ఉన్నత విద్యా మండలిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా తీసుకువెళ్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. అదేవిధంగా విద్యార్థి ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కో కన్వీనర్ సంజయ్ నాయకులు అజయ్, గౌతమ్, విజయ్, దినేష్ పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో బిజేపి మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దహనం చేసే విషయాన్ని బిజేపి నాయకులు ముందుగానే సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పోలీసులు వీరి ప్రయత్నాన్ని బగ్నం చేయడానికి శతవిధాల ప్రయత్నించారు.బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, స్థానిక ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డిలు పోలీసు సిబ్బందిని మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద మోహరించగా పోలీసుల కళ్ళుగప్పి బిజేపి నాయకులు శివాజీ విగ్రహం వద్ద కాకుండా కొత్త బస్ స్టాండ్ వద్ద ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. పోలీసులు అడ్డుకొనే లోపు బిజేపి నాయకులు ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ... బోధన్ ఎమ్మెల్యేగా సుదర్శన్ రెడ్డి ఎన్నికై 15నెలలు దాటినా నియోజక వర్గానికి ఒక్క రూపాయి కూడా తేకుండా, కేంద్రం నిదులు తెచ్చి అభివృద్ధి చేస్తున్న ఎంపి అరవింద్ ను విమర్శించడం కాంగ్రెస్ పార్టీ అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు.జిల్లాకు కేంద్రం నుండి జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయిస్తే దానిపై రాజకీయం చేస్తూ,ఎంపిని విమర్శించడమే కాకుండా ఆయన దిష్టి బొమ్మను దహనం చేసినందుకు, ప్రతిగా బిజేపి ఆధ్వర్యంలో సుదర్శన్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశామని ఆయన అన్నారు.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గత 15నెలలుగా మంత్రి పదవికోసం ఆరాటపడుతున్నారు. తప్పనియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయడంలేదని ఆయన విమర్శించారు. మూత పడిన చక్కెర కర్మాగారంని 100రోజుల్లో పునః ప్రారంభించి పూర్వ వైభవం తెస్తా అనిఎన్నికల సమయంలో మాట ఇచ్చి మాట తప్పిన బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గెంటె శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయి, బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్, సంతోష్,అబిలాష్,గంగాధర్, శ్రీనివాస్, రాకేష్, నరేందర్, ప్యాట గంగాధర్, అనిరుద్ గౌడ్, కంజరి అభినవ్, ద్యాకం సాయరెడ్డి, రఘు, అనిల్, జ్ఞానేశ్వర్, రాంరెడ్డి,నగేష్,పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు, నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నేరేళ్ల శ్రీను, సర్దార్ బిరేందర్ సింగ్, జిల్లా కోశాధికారి జి. చైతన్య కృష్ణ, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చిన మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మాజీ శాసనసభ్యులు మమ్మద్ షకీల్ అమీర్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం బోధన్ పట్టణం కొత్త బస్టాండ్ లో బిఆర్ఎస్ యువ నాయకుల ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న నిరు పేదలకు అన్నం ,పండ్లు, స్వీట్స్ ,వాటర్ బాటిల్స్, పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే షకీల్ సేవలు మరువలేనివని, ప్రజలు మళ్లీ మాజీ ఎమ్మెల్యే షకీల్ సేవలనే కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెర్క రామకృష్ణ ,నాగుల రవిశంకర్ గౌడ్,శంకర్,రామదాసు,తదితరులు పాల్గొన్నారు.

మహిళా అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలి

సీనియర్ సివిల్ జడ్జ్, డి ఎల్ ఎస్ ఎస్ సెక్రటరీ పద్మావతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి మహిళా అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలని, హింసకు గురైనప్పుడు గృహహింస చట్టం ద్వారా మహిళలకు కావాల్సిన రక్షణ, మనోవృత్తి పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పద్మావతి అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురోగతి వైపు బాటలు వేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్సపల్లి లోని కురుమ సంఘం భవన్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి పద్మావతి మాట్లాడుతూ మహిళలు పిండ దశ నుంచే దాడులు ఎదుర్కొంటున్నారని, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలంటే ప్రతి మహిళా విధ్యావంతురాలై ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మహిళలకు సంబంధించిన చట్టాల గురించి (పోక్సో యాక్ట్, భరణం, విడాకులు, గృహహింస చట్టం, వరకట్నం)కు సంబంధించిన పలు చట్టాలపై విద్యార్థినులకు వివరించారు. స్త్రీలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా ఉద్యోగులకు సత్కారం చేశారు. ఎన్నో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో మహిళలు సాధించుకున్న అనేక హక్కులపై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాడి జరుగుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దాడులను తిప్పికొట్టేందుకు మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యలో పడినట్టైందన్నారు. దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా పటిష్టంగా అమలు కావడం లేదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మనముందున్న ఏకైక మార్గమన్నారు. ఆ దిశగా మహిళల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఐద్వా జిల్లా సుజాత అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, అర్సపల్లి 15వ డివిజన్ కార్పొరేటర్ ముచుకురు లావణ్య నవీన్, విడిసి అధ్యక్షుడు తూట్కూర్ నర్సయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిర్ప లింగం, డాక్టర్ షాబుద్దీన్, మహిళలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 08-03-2025

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రభుత్వం పాఠశాలల స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ధర్నా నిర్వహించారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్య దర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను,మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు,ఉపాధ్యా యులను ఆరోగ్యంగా ఉంచుట కోసం స్వీపర్లను, స్కావెం జర్లను నియమించడం జరిగిందని, వారికి ఇచ్చే వేతనాలను మదర్స్ కమిటీల ద్వారా

ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు నిర్ణయించి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, కానీ పాఠశాలల్లో ఆ పద్ధతుల్లో వేతనాలు ఇవ్వ కుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ప్రైవేటు సంస్థల్లో పని చేసే కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేస్తున్నా ఈ రోజుల్లో ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు

ఇవ్వకపోవడం దారుణమన్నారు. కావున స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని, వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ టీ. చక్రపాణి, నాయకులు బాలరాజ్, లక్ష్మి, స్వరూప, గంగామణి, వివిధ మండలాల కార్మికులు పాల్గొన్నారు.

ట్రాక్ పునరుద్ధరణతో కాచిగూడ-నిజామాబాద్ డెమూ రైళ్లు రద్దు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ప్రతీ రోజూ కాచిగూడ-నిజామాబాద్‌మధ్య నడిచే (77601/77602) డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ఓ ప్రకటనలో ప్రకటించింది. కాచిగూడ- నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ ఓప్రకటనలో తెలిపారు.ఈ అసౌకర్యంను ప్రయాణికులు గమనించాలని కోరారు.

ఇంటర్ పరీక్షల్లో 652 మంది గైర్హాజరు

ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

వివరాలు వెల్లడించిన డిఐఈఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.652 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు.మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీలు యదగిరి, ఖాదర్ షరీఫ్ లు ధర్పల్లి లో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్ లోని రెండు పరీక్ష కేంద్రాలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు. నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్ ప్రశ్న పత్రాల పంపిణీ ని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవి కుమార్ కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ,బి కేంద్రాలను, దాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల,మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్ లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు.పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ,యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను,సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

స్థల వివాదంలో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

జిల్లా మాల సంఘం అధ్యక్షుడు ఎల్లం కంటేశ్వర్ మాల సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ మాల వర్గానికి చెందిన స్థలాన్ని అక్రమంగా కబ్జాకు పాల్పడడమే కాకుండా ఆ స్థలం విషయంలో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కంటేశ్వర్ మాల సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మాల సంఘం అధ్యక్షుడు ఎల్లం మాట్లాడుతూ కంటేశ్వర్ లోని రైల్వే కమాన్ సమీపంలో ఉన్న న్యూ బ్యాంక్ కాలనీ లో సర్వే నంబర్ 374 స్థలం మాల కులానికి చెందిన చిన్న నీలయ్య గతంలో సంఘ నిర్మాణం కోసం మాల సంఘానికి కేటాయించారని తెలిపారు. ఈ

స్థలంలో మాల కులానికి చెందిన వారి పిల్లల కోసం స్టడీ సర్కిల్ భవన నిర్మాణాన్ని నిర్మించేందుకు నిర్ణయించామన్నారు. ఆ స్థలాన్ని చదును చేసే క్రమంలో ఆ పక్కన ఉన్న పోలీసు శాఖ ఉద్యోగి హైదరాబాద్లో ఉంటూ అక్కడి నుంచి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆ స్థలం తనదేనని, జోలికి ఎవరు రాకూడదని, ఒకవేళ అలాంటి సాహసం చేస్తే జైలుకు పంపుతానని పోలీసు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటప్పుడు ఆ స్థలానికి సంబంధించిన పట్టా పుస్తకం గాని డాక్యుమెంట్ గాని ఏమైనా ఉంటే చూపించాలని అడగడంతో అతని వద్ద నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదన్నారు. పోలీసు శాఖను అడ్డుపెట్టుకొని తమను వేధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై ఇదివరకే సంబంధిత పరిధిలోని పోలీస్ టౌన్ లో ఫిర్యాదు చేశామని చెప్పారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాజు, రాజేందర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్డిఓ కు పసుపు పౌడర్ అందజేసిన రైతు ఉత్పత్తిదారుల డైరెక్టర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ పరిధిలోని డి ఆర్ డి ఓ కార్యాలయంలో డి ఆర్ డి ఓ సాయ గౌడ్ కు జక్రాంపల్లి మండలం మనోహరాబాద్ గ్రామానికి చెందిన జయం కేపిఎం రైతు ఉత్పద్దార్ల సంఘానికి చెందిన డైరెక్టర్లు పాటుకూరి తిరుపతిరెడ్డి, పుప్పాల నగేష్ పసుపు పౌడర్ ను అందజేశారు. వారి పసుపు పరిశ్రమలో పండించిన విలువ ఆధారిత వస్తువులను పరిచయం చేస్తూ పసుపు పౌడర్ ను అందజేస్తూ జిల్లాలో ఉన్న ఐకెపి ద్వారా మహిళా సంఘాలకు కూడా ఈ పసుపు పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పనతో పాటు పసుపు విలువ ఆధారిత వస్తువులైన పౌడర్, పసుపు ఆకుల తోటి తీసిన ఆయిల్, లేదా ఎక్స్ట్రాక్ట్ క్వాలిటీ పసుపు కొమ్ములు, ఇతరత్రా పరిశ్రమలో తయారు చేసిన

వస్తువుల ద్వారా మహిళా సంఘాలకు కూడా ఉపాధి కలగడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు కూడా ఉంటాయన్నారు. కాబట్టి వాటిని నిజామాబాద్ జిల్లాలో ఉన్న మహిళా సంఘాల అందరికీ ఈ పరిశ్రమను పరిచయం చేయించి మునుముందు మహిళా సంఘాలకు కూడా ఉపాధి కల్పనతో పాటు వారి ద్వారా కూడా మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకుని మహిళా సంఘాలు లాభాలు పొందవచ్చని ఈ సందర్భంగా డిఆర్డిఓకు వివరిస్తూ రానున్న రోజులలో మహిళా సంఘాలకు ఇట్లాంటి పరిశ్రమల్లో అవకాశాలు కల్పించబడతాయని వివరంగా తెలియజేశారు. దీనికి స్పందించిన డిఆర్డిఓ ఆఫీసర్ త్వరలో మహిళలను ఈ పరిశ్రమ సందర్శనకు తీసుకొస్తానని, వారికి కూడా ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి కలిగేటట్లు ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా డైరెక్టర్లకు తెలియజేశారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పోతరాజు సాయి చైతన్య నియమితులయ్యారు. ఈ మేరకు పోలీసు ఉన్నదా అధికారులు ఉత్తర్వు జారీ. 2016 బ్యాచ్కు చెందిన సాయి చైతన్య ప్రస్తుతం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పనిచేస్తున్నారు. అయితే తాజాగా జరిగిన బదిలీలలో ఈయన నిజామాబాద్ కు బదిలీ అయ్యారు. గతంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేసిన కల్మేశ్వర్ ఐదు నెలల క్రితం హైదరాబాదులో ట్రైనింగ్ సెంటర్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఇప్పటివరకు కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. తాజాగా జరిగిన ఐపీఎస్ ల బదిలీలలో భాగంగా పోతరాజు సాయి చైతన్య నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా బదిలీ అయినట్లు అధికారికంగా వెల్లడైంది.

ఎడపల్లి సబ్ డివిజన్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో సబ్‌స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కొరకు గాను నేడు విద్యుత్ సరఫరాలో 2గంటలపాటు అంతరాయం ఏర్పడు తుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ెంంజల్ మండలంలోని తాడ్ బిలోలి గ్రామంలో,ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్, బోధన్ మండలంలోని కల్దుర్కి సబ్ స్టేషన్, సంగెం సబ్ స్టేషన్ గ్రామాలలో నేటి సాయంత్రం 3నుండి 5గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని విద్యుత్ వినియోగదారులు,పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. సాయంత్రం ఐదు తర్వాత విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు.ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయునట్లు ఆయన తెలిపారు.

అడవికి నిప్పు.. పర్యావరణానికి ముప్పు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్ గ్రామాల మధ్య రహదారి పక్కన అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు కిలోమీటర్ల మేర అడవి అగ్నికి ఆహుతి అయ్యింది.అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల ఎదుగుతున్న చెట్లు కాలిపోవడమే కాకుండా వన్య ప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతాయని అటవీశాఖ అధికారులు పేరొంటున్నా అడవుల్లో నిప్పు పెట్టడం మాత్రం మానడంలేదు. వంట చెరుకు కోసం,పశువుల కాపర్లు, తునికాకు సేకరించే తమ స్వప్రయోజనాల కోసం అడవులకు నిప్పు పెడుతున్నట్లు తెలుస్తుంది. ఆకురాలు కాలంలో చెట్ల ఆకులన్ని రాలిపోయి ఎండిపోతాయి.దీంతో ఒక్కచోట నిప్పు పెడితే అడవంతా వ్యాప్తిచెంది చెట్లన్నీ దగ్ధం అవుతాయి. దీంతో ఆ అడవిలో ఉండే వన్య ప్రాణులు తమ అవాసాలను కోల్పోవడమే కాకుండా అక్కడ జీవించలేని పరిస్తితి నెలకొంటుంది. కాలిపోయి కూలిపోయే చెట్లను నరికి వంట చెరుకుగా ఉపయోగించుకోవచ్చని నెపంతో పచ్చని అడవికి నిప్పు పెట్టి వాతావరణ కాలుష్యంను సృష్టిస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ప్రయాణించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబడుచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని జ్ఞానాన్ని పొందాలని సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యా చారాలు నివారణకై చట్టాల మీద అవగాహన పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశా లత, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి,న్యాయమూర్తులు కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంతరావు, ట్రెజరర్ దీపక్, లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్, మహిళా న్యాయవాదులు కవితా రెడ్డి, నీరజ, పరిపూర్ణా రెడ్డి, రజిత, మానస, అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కర ఘాట్ వద్ద గుర్తు తెలియని మహిళ శవం లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /రెంజల్

నిజామాబాదు జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి పుష్కర ఘాట్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైంది. రెంజల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కందకుర్తి గోదావరి నదిలోని పుష్కర ఘాట్ వద్ద ఓ మహిళా 55నుండి 60 సంవత్సరాల వయస్సు గల శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తు తెలియని మహిళగా కేసు నమోదు చేసి శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.మృతురాలు 55 నుండి 60సంవత్సరాల వయస్సు ఉంటుందని ఎవరైనా తప్పిపోయి ఉంటే గానీ సదరు మహిళ వివరాలు తెలిస్తే రెంజల్ పోలీసులకు తెలపాలన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 08-03-2025

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

లేని పక్షంలో పోరాటం తప్పదు

యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించిన పక్షంలో పోరాటం చేయక తప్పదని అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు అన్నారు. సిఐటియు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానంగా అంగన్వాడీ ఆయాలు స్థానిక సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా గత పది నెలలుగా మూడు ప్రాజెక్టుల పరిధిలో సెంటర్ హత్యలు ఇవ్వకుండా చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు తమ వేతనాల నుంచి ఖర్చు పెట్టాల్సి వస్తుందని, ఫలితంగా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పైగా బోధన్ తదితర ప్రాజెక్టులో 3, 4 సంవత్సరాల నుంచి గ్యాస్ బిల్లులు చెల్లించటం లేదని వీటికి తోడు పోపు సామాన్లు బిల్లులను ఆన్లైన్ బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని, వీటన్నిటితో పాటుగా విపరీతమైన పని భారాన్ని మోపటంతో పాటు సూపర్వైజర్ల వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. సకాలంలో బిల్లులు చెల్లించకుండా అంగన్వాడీల పై పని భారాన్ని మోపటంతో పాటు సెలవులను కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంగన్వాడీలను బానిసలుగా చూస్తున్నారని ఓరు ఆరోపించారు. అధికారులు తమ వైఖరిని మార్చుకోని యెడల అంగన్వాడీలు పోరాటం చేయాల్సి వస్తుందని, దానికి ప్రభుత్వమే బాధ్యత వైశాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, కోశాధికారి చంద్రకళ, ఉపాధ్యక్షురాలు శివరాజమ్మ, సహాయ కార్యదర్శి ఎలిజిబెత్ రాణి, యమునా జిల్లా కమిటీ సభ్యులు వాణి, గోదావరి, రాణి, సందీప, సరిత, లక్ష్మి, జగదాంబ, విజయ తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి

డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని, దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేమ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్, నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌తో వాహ దారులకు ప్రయోజనకరం

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సెంట్రల్ లైటింగ్ వాహనదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం బస్ స్టాప్ లో రాజీవ్ రహదారిపై ఏహెచ్కెఆర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెంటర్ లైటింగ్ ను శుక్రవారం ఆయన స్విచ్ ఆన్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఇందారం ఓసిపి ఫ్లైఓవర్ వంతెన నుంచి పవర్ ప్లాంట్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు ఏహెచ్కెఆర్ సంస్థ చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏహెచ్కెఆర్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్‌ను పురస్కరించుకొని నిరుపేద ముస్లిం లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి,ఆదుకోవాలని పట్టణ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు కోరారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదులకు రంగులు వేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు ప్రతి నెల వేతనాలు ఇచ్చేదని, గత మూడు నెలలుగా వారికి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను వెంటనే పంపిణీ చేయాలని, మసీదులలో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగం కార్యదర్శి ఫిరోజ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, మైనార్టీ నాయకులు మజార్ సలావుద్దీన్, ఖాజ మొయినుద్దీన్ లు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

మండల విద్యాధికారి దత్తు మూర్తికి వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాతబస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ధనార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండల విద్యాధికారి దత్తు మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, తెలంగాణ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రేగుంట క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ, జీవో ఎంఎస్ నెంబర్ 1కి విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపై అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు, అగ్నిప్రమాద నివారణ చర్యలు, విద్యార్థులకు ప్లే గ్రౌండ్ వంటివి లేకుండానే పాఠశాలను నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాల ఆవరణలోని వాష్ రూమ్ లు తరుచూ శుభ్రం చేయక పోవడంతో, దుర్గంధం వెదజల్లి, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. కనీస విద్యార్హతలేని ఉపాధ్యాయు లతో విద్యాబోధన చేయిస్తు, పాఠశాల ఆవరణలోనే బుక్స్, టై, బెల్ట్, షూస్ వంటివి అమ్మకాలు చేస్తూ, పాఠశాలను వ్యాపార కేంద్రంగా మలిచారని మండి పడ్డారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా ప్రస్తుతం జరగనున్న వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని, విద్యార్థులకు ప్రత్యేకంగా హాల్ టికెట్ లను తయారుచేసి, వాటిపై విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజులు వివరాలు రాస్తూ, విద్యార్థులకు పంపిణీ చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన యాజమాన్యం ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయడమే కాకుండా పరీక్షల సమయంలో విద్యార్థులను ఫీజుల పేరిట మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, వారి విలువైన సమయాన్ని పరీక్షలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు చేపట్టి, పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

బిఎస్ఎన్ఎల్ సమావేశంలో చైర్మన్ హోదాలో పాల్గొన్న ఎంపీ అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చైర్మన్ హోదాలో పాల్గొన్నారు.టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో చైర్మన్ హోదాలో పాల్గొన్న అరవింద్ పలు అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు.అంతకుముందు సంబంధిత అధికారులు ఎంపీ అరవింద్ కు ఘన స్వాగతం పలికారు.అదేవిధంగా టెలికాం అడ్వైసరీ కమిటీ సభ్యులు,జీఎం మెంబర్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,డిప్యూటీ జనరల్ మేనేజర్ జగరాం,ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సమా వేశంలో బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలు, ప్రజలు ఎదుర్కొంటున్న నెట్ వర్క్ సమస్యలు అంశా లపై చర్చించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత్ రాష్ట్ర సమితి పార్టీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశన్నగారి జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ ఉద్యమ కారులు, పార్టీ నాయకులు, జిల్లా యువజన విభాగం నాయకులు బ్యాండ్ బాజా మంగళ వాయిద్యాలతో బర్త్ డే కేక్ కట్ చేశారు. అదేవిధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. అంతేకాకుండా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు తదితర కార్యక్రమాలు 300 వందలకు పైగా కార్యకర్తలతో కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాదన్నగారి విఠల్రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, కొత్తూర్ లక్ష్మారెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, చింత మహేష్, యువజన విభాగం నాయకుడు అభిలాష్ రెడ్డి, కరిపే రాజు, సురేష్, సంతోష్, చింతకాయల రాజు, శంకర్, శేఖర్ రాజు, జామల్ పూర్ రమేష్, సాదిక్, కృష్ణ కార్యాలయ కార్యదర్శి, జిల్లా నాయకులు అందరూ పాల్గొని ఘనంగా బర్త్ డే సంబురాలు నిర్వహించి అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పరీక్ష ప్రశ్న పత్రాలు తీసుకొని వచ్చేటప్పుడు,ఆన్సర్ పేపర్లు తీసుకుని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ గా ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వహించాలని సూచించారు.పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను సైతం ఉండాలన్నారు.పరీక్ష కేంద్రం వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, పట్టణ సిఐ ప్రమోద్ రావు లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 08-03-2025

సిఎండి స్థాయి స్ట్రక్చరల్ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజర్ డైరెక్టర్ తో శుక్రవారం గుర్తింపు కార్మిక సంఘమైనా ఏఐటీయూసీ తో నిర్వహించిన 38వ సిఎండి స్థాయి స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందని ఏఐటియుసి నాయకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పెర్ఫ్ పై ఐటి తిరిగి చెల్లించాలని కోరగా, దీనితో సంస్థకు సంవత్సరానికి 91 కోట్లు ఖర్చు అవుతుందని, అయినప్పటికీ దీనిపై యాజమాన్యం ఇన్ ప్రిన్సిపాల్ అంగీకరించిందని, దీనిపై కమిటీ వేశారని తెలిపారు. అదేవిధంగా సొంతింటి పథకం గురించి యాజమాన్యం అంగీకరించిందని, విధివిధానాలను కమిటీలో నిర్ణయిస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రి పెట్టడానికి యాజమాన్య అంగీకరించిందని, రిటైర్డ్ అయిన కార్మికులు మందులు హైదరాబాద్ లో ఉన్నవారికి సింగరేణి భవన్ లో ఇచ్చుటకు యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. రిటైర్డ్ అయిన కార్మికులకు కంపెనీ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన 40శాతం కట్టింగ్ నిలుపుదల చేశారన్నారు. అన్ని గనులు, విభాగాల్లో కార్మికులకు లాకర్లు, కబోర్డులు, ఆఫీసులో ఫర్నిచర్లు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని, సెక్యూరిటీ, ఆసుపత్రి సిబ్బంది, ఎలక్ట్రిషన్, ఫిట్టర్లకు, అన్ని రకాల మజ్దూర్ల డిజిగ్నేషన్ లను మార్చుటకు అంగీకరించారని, బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రేనిగా ఇచ్చేందుకు యాజమాన్యం ఒప్పందం చేసుకుందని తెలిపారు. డిస్మిస్ అయిన కార్మికులకు ఐదు సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరంలో 100 మాస్టర్లు ఉంటే వారికి అవకాశం కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు అంగీకరించారన్నారు. జేఎంఓ, జేటిఓ, జేఏఓ లకు ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాలు ఉన్నవారికి, ఈ 1 గ్రేడ్ కు అర్హత ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకారం తెలిపిందని వివరించారు. మారు పేర్లపై పనిచేసిన వారి పిల్లలకు, డేటాఫ్ బర్త్ మార్పు కొరకు సర్టిఫికెట్స్ పెట్టిన వారికి, విజిలెన్స్ కేసులను యాజమాన్యం, గుర్తింపు సంఘంతో కమిటీ వేసి, పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకారం తెలిపిందని తెలిపారు. 11 రకాల అలవెన్సులు పెంచుటకు చర్చల్లో యాజమాన్యం ఒప్పుకుందని, డిస్మిస్ అయినా జేఎంఈటి లందరిని వెంటనే తీసుకోవడం జరుగుతుందని, ఈపి ఆపరేటర్లను మిషనరీ గ్రేడ్ ప్రకారం డి నుండి సి కి, సి నుండి బి కి ఇచ్చుటకు అంగీకరించా రన్నారు. సొంతిల్లు కట్టుకున్న వారికి క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకారం తెలిపారని, మైనింగ్ స్టాఫ్ తో పాటు ట్రేడ్ మెన్ లకు సైతం మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి సర్దేప్లో సూటబుల్ జాబు ఇచ్చేందుకు అంగీకారం కుదిరిందాన్ని వివరించారు. అదే విధంగా గత డైరెక్టర్ స్థాయి సమావేశంలో అంగీకరించిన ఎన్ మైనస్ వన్ తో పాటు అన్ని అంశాలను చైర్మన్ అంగీకరించారని, వాటిని అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య, కే వీరభద్రయ్య, వైవి రావు, ముష్కే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, అక్బర్ అలీ, వై రామ్ గోపాల్ లు పాల్గొన్నారు.

సృష్టికి మూలం స్త్రీ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సృష్టికి మూలం స్త్రీ అని, ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే దేవతలు పూజలు అందుకుంటారని మహాబుబాబాద్ కేంద్రీయ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. స్త్రీ వివిధ రూపాలలో ఉంటూ, కుటుంబ బాధ్యతే కాకుండా, సమాజం పట్ల కూడా ఎంతో బాధ్యతగా ఉంటూ, నేడు విద్యావంతులై పురుషులతో పాటు సమానంగా అన్ని అవకాశాలల్లో పోటీ పడుతున్నారని అన్నారు. స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అయినప్పటికీ కూడా ఇంకా వివక్షత అక్కడక్కడ కనిపించడం విచారకరమని అన్నారు. మానవతా విలువలు అలవర్చుకోని, వాటిని ఆచరించినప్పుడే స్త్రీలపై జరుగుతున్న వివిధ రకాల అఘాయిత్యాలు నివారించవచ్చునని తెలిపినారు. స్త్రీలకు ఉన్నటువంటి చట్టాల పైన ఇంకా లోతైన అవగాహన కల్పించవలసినటువంటి అవసరం ఉన్నదని తెలిపినారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి మెమెంటోలను అందించి సత్కరించినారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది,

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారిలు మాట్లాడుతూ సమాజం, కుటుంబం నిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందన్నారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమన్నారు. వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు,ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా టిఎన్జీవో నాయకులు

నేడు టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హైదరాబాద్ టీఎన్జీవో భవనంలో శుక్రవారం సంఘం కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షత నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన టిఎన్జీవో సభ్యులు హాజరయ్యారు. సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై కేంద్ర సంఘం అధ్యక్షులతో చర్చించారు. అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో శనివారం వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని టీఎన్జీవో మహిళా సభ్యులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షురాలు కేజీయా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, కార్యవర్గ సభ్యులు పద్మజ, విజయ లు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే ల చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాజీపేట - బల్లార్షా వెళ్లే రైలును పునః ప్రారంభించడంతో పాటు పట్టణ రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైలును పునః ప్రారంభం కావడానికి, పట్టణ రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ కొరకు కృషిచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ల చిత్రపటానికి శుక్రవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల క్రితం కరోనా సమయంలో పట్టణ రైల్వే స్టేషన్ లో కాజీపేట, బల్లార్షా ప్యాసింజర్, ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదలను ఆపివేశారని, దీనితో పట్టణ, మండల, పరిషత్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ, సమీపంలోని బెల్లంపల్లి, రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ కు వెళ్లి, రైలు ప్రయాణం కొనసాగించే వారని తెలిపారు. ఈ సమస్యపై తాను, శ్రీపతి నగర్ బస్తీ వాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆటోడ్రైవర్లు రైలు పునః పట్టణ రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని పలుమార్లు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ లకు విజ్ఞప్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమస్య పై ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి కేంద్ర రైల్వే శాఖ మంత్రిని అశ్విని వైష్ణవ్ ను కలిసి, రైలును పునః ప్రారంభించడంతోపాటు పట్టణ రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఇప్పించాలని కోరడం జరిగిందన్నారు. వారి కృషితోనే పట్టణ రైల్వే స్టేషన్ లో కాజీపేట, బల్లార్షా రైలుకు హాల్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ప్రత్యేకంగా చొరవ చూపి, సింగరేణి ప్యాసింజర్ రైలును సైతం పట్టణ రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇప్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కుండే రామకృష్ణ, భోగి వెంకటేశ్వర్లు, పోలు సంపత్, రామసాని సోమయ్య, కిష్టయ్య, శనిగారపు చంద్రయ్య, కోల రాజిరెడ్డి, అన్న మదనయ్య, రామసాని సురేందర్, సముద్రాల సంపత్, ఎలగందుల వెంకన్న, చింతల రాజు లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైన మంచిర్యాల డిగ్రీ విద్యార్థులు

డిజిటల్ రంగంలో తెలుగు భాష అభివృద్ధి, అధ్యయనం, డిజి టెల్ అంశంపై పరిశోధన

అభినందించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులకు హైదరాబాద్ లో నిర్వహించిన జిజ్ఞాస పోటీలకు జిల్లాలోని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి చక్రపాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం అధిపతి ఎండి గులాం రసూల్, అధ్యాపకురాలు త్రివేణి పర్యవేక్షణలో కంప్యూటర్ విభాగం విద్యార్థిని విద్యార్థులు హర్షవర్ధిని, రాజశేఖర్, సాహితీ, శ్రీనాథ్, సంధ్య లు డిజిటల్ రంగంలో తెలుగు భాష అభివృద్ధి, అధ్యయనం, డిజి టెల్ అనే అంశంపై పరిశోధన చేశారన్నారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఆప్స్ కు సంబంధించి నా కోడింగ్ ను తెలుగు భాషలో ఎందుకు రాయకూడదు అనే ఉద్దేశ్యంతో వివరణాత్మక పరిశోధన చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఈ పరిశోధన అంశాన్ని మార్చి 6న పర్యవేక్షకుల సమక్షంలో పరిశోధన పత్రాలను సమర్పించి, పిపిటి ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఇంతటి ఘనత సాధించిన పర్యవేక్షకులను, విద్యార్థులను ఆయన అభినందనలు తెలియజేస్తూ, వారి పరిశోధన కళాశాలకు ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిజ్ఞాస కోఆర్డినేటర్ టి గంగయ్య, తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ ఎస్ హరీష్ కుమార్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

శ్రీరాంపూర్ ఓసి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కొరకు చేపట్టిన భూ సేకరణలో నిర్వాసితులైన, అర్హులైన వారికీ నష్టపరిహారం అందించాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సింగరేణి అభివృద్ధిలో భాగంగా భూ ఉపరితల గని ప్రాజెక్ట్ కొరకు మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలంలోని గుత్తాదారుపల్లి గ్రామం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, రైల్వే ట్రాక్ కొరకు కేటాయించారని ఇండ్లు, జీవనాధమైన వ్యవసాయభూములు కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ సమయంలో అప్పటి జైపూర్ మండల తహశీల్దార్, మంచిర్యాల ఆర్డీవో లు బాధిత కుటుంబాలను ఎస్ఈఎస్ సర్వే, పిడిఎఫ్ ఫ్యామిలీలుగా గుర్తించి, ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, డబ్బులు చెల్లిస్తామని పలుమార్లు సర్వేలు చేసి, ఇప్పటి వరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే పట్టా భూములను,ఇండ్లను కూలగొట్టి, మమ్మల్ని నిత్యం భయాభ్రాంతులకు గురిచేస్తూ సింగరేణి అధికారులు దళితులమైన మమ్మల్ని మానసిక క్షోబకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా మా ఇండ్లను కూలగొట్టి మా భూములను తీసుకుంటున్న సింగరేణి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళా దినోత్సవ సందర్భంగా క్రచ్ ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రచ్ ఏర్పాటుపై ఆదేశాలు ఇచ్చి, మహి ళలకు కానుకగా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్య దర్శి అల్లి రాజేందర్లు శుక్రవారం ప్రకటనలో కోరారు. గత మూడు సంవత్సరాలుగా యూనియన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మొదలుకొని అన్ని ఏరియాల జిఎం లకు,సింగరేణి డైరెక్టర్లకు వినతిపత్రం ఇచ్చిన, ఇప్పటి వరకు అది ఎక్కడ ఆచరణకు తీసుకు రాలేదన్నారు. మరోవైపు గెలిచిన సంఘాలు స్ట్రక్చరల్ సమావేశాల్లో మాట్లాడతామని దాటవేస్తున్నారే తప్ప, ఆచరణలోకి తీసుకురావడం లేదని ఆరోపించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ట్రక్చరల్ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజ మాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి క్రచ్ ఏర్పాటు పై ప్రకటన తీసుకురావాలని డిమాండ్ చేశారు.

గాంధారి బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో గల బస్ స్టాండ్ లో ఆర్టీసీ కంట్రోలర్ ఉమాపతి చలి వేంద్రంని ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రయా ణికుల సౌకర్యార్థం కొరకు ఏర్పాటు చలి వేంద్రం చేశామని ఆయన పేర్కొన్నారు.వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్థిని తీర్చడానికి చల్లటి మంచి నీటిని జరుగుతుందన్నారు. ఈ వేసవి కాలం లో చలి వేంద్రం ద్వారా ప్రయాణికులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది అయినా తెలిపారు.చలివేంద్రం వేసవి కాలం ముగిసే వరకు ఉంటుందని చెప్పారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం ఆర్టీసీ అధికారులు కోరారు. ఈ సందర్భంగా ప్రయాణి కులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 08-03-2025

ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించాలి



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్

అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దానకిశోర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లించేందుకు ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దానకిశోర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి తో కలిసి ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రిజిస్ట్రార్ల, సబ్-రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, ఆయా జిల్లాలో అనుమతి లేని లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు మార్చి 31 నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి, ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులైన వారి డాక్యుమెంట్లు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి, రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రుసుము చెల్లింపుదారులు సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పరిష్కరించి, రుసుము చెల్లింపు ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సబ్ రిజిస్ట్రార్లు ప్రియాంక, సాయికుమార్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని ఆకెనపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించి, అనంతరం వారు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయి పంచిపెట్టి, అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెరిపోతుల రాజేశ్వరి మాట్లాడుతూ, సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని, ప్రతి పనిలో మహిళలు ముందుండి నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే జ్యోతి, ఏ సునీల్ కుమార్, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి మండల తహశీల్దార్ జ్యోత్స్న, డిప్యూటీ తహశీల్దార్ కల్పన లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జ్యోత్స్న, డిప్యూటీ తహశీల్దార్ కల్పన లు మాట్లాడుతూ, ముందుగా మహిళ విద్యార్థులకు, అధ్యాపకులకు అందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో మహిళలు తమదైన పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని, నేటితరం మహిళలు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, అన్ని రంగాల అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని తెలిపారు. కళాశాల మహిళా విద్యార్థినీలు వారు ఎంచుకున్న రంగాల్లో విజయ సాధించి, స్ఫూర్తిదాయకంగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యాభివృద్ధికి మహిళా అధ్యాపకులు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మరిన్ని వనరులు సమకూర్చాల్సిన అవశ్యకతను ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతకు చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ, టిజిఏటిడిసి, భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, ఐ అండ్ కార్డ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సిసి రోడ్లు, ఇతర నిర్మాణ పనులతో పాటు ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఏఐడిసి ప్రాజెక్టు అధికారి ఏ శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి, ఐ అండ్ కార్డ్ ఏఈఈ జి విజయ్ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, చార్జీలను పెంచడం జరిగిందని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ, ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకురావాలని, క్రమంగా తప్పకుండా విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రక్తహీనత, ఆర్బిఎస్కె పరీక్షలు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్, సిడిపిఓ లు విజయలక్ష్మి, స్వరూపారాణి, జిల్లా సమన్వయకర్త బి రజిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీర్కూర్లో ఘనంగా మహిళా దినోత్సవం..

ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మానం...

లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొన్నిచోట్ల అధికంగా ప్రభుత్వ సహకారంతో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించగా. మరికొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మహిళ దినోత్సవ సందర్భంగా సన్మానించి గౌరవించారు. బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐకెపి ఎపిఎం గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో భాను ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు తన కాళ్ళ మీద తాను నిలబడి విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళా పొదుపు సంఘాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలు అందిస్తుందని వాటిని చేసుకొని స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, అంతేకాకుండా పిల్లలకు ఉన్నత చదువులు చదివించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి కన్న తల్లులు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో భాను ప్రకాష్ వెల్లడించారు. ఇప్పటికే ఐకెపి ఆధ్వర్యంలో రుణాలు తీసుకున్న కొంతమంది మహిళలు స్వయం ఉపాధి పథకాలు పెట్టుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. చేప పిల్లల పెంపకం, కుట్టు మిషన్లు, ప్రభుత్వం అందిస్తున్న ఆర్టీసీ బస్సులు కొనుగోలు, కిరణ దుకాణాలు, పచ్చడి దుకాణాలు. పిండి గిర్నీలు, పాడి గేదెల పెంపకం, లాంటి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం అన్ని రకాలుగా సుఖసంతోషాలతో ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీడీవో భాను ప్రకాష్ సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచడం మహిళలకు పూలమాల జ్ఞాపికాశాలులతో ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.

పని ఒత్తిడితో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆత్మహత్యాయత్నం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పని ఒత్తిడి వల్ల బాన్సువాడహౌఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.మనస్తపం చెందుతున్న శ్రీకాంత్ పని ఒత్తిడి ఎక్కువ కావడంతోహొగురువారం విధులు ముగించుకొని సాయంత్రం 6 గంటలకు కృష్ణానగర్ తండా వద్ద గడ్డి మందు తాగాడు.ఇంటికి వచ్చి అత్తమ్మకు గడ్డి మందు సేవించినట్లు తెలిపాడు. హుటాహుటినహౌపట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.2018 నుంచి బాన్సువాడలోహౌపీఈగా విధులు నిర్వహిస్తున్నారు.2022లో షాద్ నగర్కు ట్రాన్స్ ఫర్ అధికారులు డిప్యూటేషన్ పై బాన్సువాడలోనే విధులు అప్పగించారు.

టీటీడీ దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న పోచారం.. దంపతులు కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారు తెలంగాణ తిరుమల దేవస్థానము (టీటీడీ) నందు జరుగుతున్న శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన శ్రీ దేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి.స్వామి వారి కళ్యాణానికి ముందుగా జరిగిన హోమంలోసతీసమేతంగా పూజలునిర్వహించినపోచారం.ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా, ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు డాక్టర్ రవీందర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, భక్తులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ ఎత్తున భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 08-03-2025

బీర్కూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పర్యటన

పర్యటనకు సంబంధించిన సమాచారం

బీసీ నాయకులకు ఇవ్వకపోవడంతో మండి పాటు...

బీర్కూర్ బీసీ సామాజిక వర్గ నాయకులపై రెడ్డి వర్గం చిన్నచూపు చూపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డిహొగురువారం నియోజకవర్గం లో పర్యటన చేశారు, మధ్యాహ్నం రెండు గంటలకు బాన్సువాడ క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ కార్యకర్త సమావేశం, మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మేక వీరాజ్ మనవని నూతన వస్త్రధారణ, మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు నసురుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలుహొమూర్తిమూర్తి ఈ మధ్యకాలంలో చనిపోవడంతో వారి కుటుంబానికి మాత్రమే పరామర్శిస్తారు అనిహొ బీర్కూర్హొ మండల కార్యకర్తలకు, బిసి నాయకులకు సమాచారం తెలిపి, అనంతరం బీర్కూర్ మండల కేంద్రానికి బాన్సువాడ నియోజక వర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి రానున్నట్లు కార్యకర్తలకు బిసి నాయకులకు సమాచారం తెలపకుండా రెడ్డి వర్గం నాయకులు ప్లాన్ చేసుకున్నట్టు సమాచారం. ఏనుగు రవీందర్ రెడ్డి బీర్కూరు మండల కేంద్రంలో పర్యటించడంతో, తాను బీర్కూర్ వస్తున్నట్టు సమాచారం బీసీ నాయకులకు ఇవ్వలేదని ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం పై బిసి నాయకులుమండిపడుతున్నారు. ఉద్దేశపూర్వకంగా బీసీలను అనుగదొక్కడానికి రెడ్డి సామాజిక వర్గం ప్రయత్నిస్తుందని బిసి నాయకులుమండిపడుతున్నారు. ఇప్పటికైనా బిసి నాయకుల్లారా ఒక తాటిపైకి రండి అంటూ బిసి జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య పిలుపునిచ్చారు.

ఆరు గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలి.

మిర్చి రైతులకు మద్దతు ధర చెల్లించాలి.

సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో రాయలవీరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఏ ఒక్కటి కూడా పూర్తి చేయకపోగా ప్రజలను మోసపుచ్చుతున్నారే తప్ప, ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు.అంతేకాకుండా అన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టమన్న సందగా రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించకుండా దళారుల చేతిలో మోసపోయే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది అన్నారు. రైతు పండించిన మిర్చి ధరలకు ఒకప్పుడు కింటాకు 25 వేల రూపాయలు ధర పలకగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 14 వేల రూపాయలు మాత్రమే చెల్లించడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక మండలంలో చాలామంది రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మనం చూసామన్నారు. ఈ రైతు ఆత్మహత్యలు ఇలాగే కొనసాగితే రాష్ట్రం అల్ల కుల్లాలం అయితదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు పండించిన మిర్చి పంటకు కనీసం 25 వేల రూపాయలు మద్దతు ధర చెల్లించాలని కోరారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టి పోరాటాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, మండల కమిటీ వత్సవాయి జానకి రాములు,నన్నక్క కృష్ణమూర్తి తోటకూరి వెంకట నరసయ్య, మద్దిని బసవయ్య,గడ్డం కోటేశ్వరరావు,దేశ బోయిన ఉపేందర్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాంధారిలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రం లో శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో గాంధారి చెర్మల్ ఎక్స్ రోడ్డు వద్ద భయంకరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. గాంధారి ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా, పెద్ద గుజ్జుల్ గ్రామానికి చెందిన జరుపుల తుకారాం తన బైకుపై ఇంటికి వెళ్తుండగా, గాంధారి వైపు వస్తున్న మద్దెల రవి (TS 17K 4316) బైకు ఢీకొట్టింది.వేగంగా వెళ్తున్న తుకారాం బైకును ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించగా, ఎదురుగా వస్తున్న రవి బైకు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తుకారాం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రవికి కాలుకు, ఇతర చోట్ల తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. గాంధారి ఎస్ఐ బి. ఆంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. తుకారాం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు

ఎల్సోజు చామంతి నరేష్ చారి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గాఎల్సోజు చామంతి నరేష్ చారి గురువారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు మాకు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా అవకాశం రావడమే అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేలు,మంత్రులకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల్ జగ్గారి శేఖర్ రెడ్డి సతీ మని సరళ కొద్దీ రోజుల శ్రీతం మరణించారు. వారి కుటుంబాన్ని ,నస్రుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగేయ్ సాయిలు మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబాలని పరామర్శించి, వారి కుటుంబాలకి మనోధైర్యాన్ని యిచ్చిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఏనుగు రవీందర్ రెడ్డి.ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బాధిత కుటుంబ సభ్యులు,ఉన్నారు.

మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

'మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు - శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం."

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించాలి - శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందు మతి శ్రీరంగం." శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్, శ్రీరంగం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, న్యాయవాది, వారు మాట్లాడుతూ, అద్భుతమైన మహిళలకు ఒక సందేశం, వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ప్రతి మహిళ ముందుకు వచ్చి, తన ప్రతిభను ప్రదర్శించి, తన అభిరుచులు, సిద్ధాంతాలు, నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. ఇది మీరు అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనమందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ, కలిసికట్టుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ.. సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

పోతంగల్ కలన్‌లో తాగునీటి కష్టాలకు చెక్

డా.పైడి ఎల్లారెడ్డి సహకారం తో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం పోతంగల్ కాలన్ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు డా. పైడి ఎల్లారెడ్డి ముందుకొచ్చారు.(పి. వై.ర్)ట్రస్ట్ ద్వారా నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఆయన స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాఎఎ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలి"అని సూచించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ."మా నియోజకవర్గంలో మీలాంటి మంచి వ్యక్తి పుట్టడం మా అదృష్టం. మీరు మా దాహార్తిని తీర్చారు.మీకు మా హృదయ పూర్వక కృత జ్ఞతలు"అని అయినను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎక్స్కోజర్ విజిట్‌లో గాంధారి ఉన్నత పాఠశాల

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో గల జెడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 6వ ,7వ తరగతి విద్యార్థులు ఎక్స్కోజర్ విజిట్ 2ఫేజ్‌లో భాగంగా డిచ్పల్లి ఖిల్లా రామాలయం, నర్సింగ్‌పల్లి, సారంగాపూర్, బాసర సరస్వతి ఆలయాలు సందర్శించడం జరిగింది. చారిత్రక కట్టడాలు,పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణ శైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలుసుకోవచ్చని ప్రధానో పాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. విజ్ఞానాన్ని పెంపొందించే ఈ సందర్శనలో ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, శంకర్ గౌడ్,శరణ్య ,సంగీత, నాగలక్ష్మి ,సాయిలు, శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంతో ఆనందంగా పాల్గొన్నారు.

హిందూ సంఘాల ఐక్యవేదిక వర్ని ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి మెమోరండం సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని కేంద్రంలోని సత్య నారాయణపురం గ్రామంలో రామా లయం వెనకాలే ఉన్న చర్చి వద్ద యాభై అడుగుల ఎత్తులో ఒక కట్టడాన్ని దేవ సహాయం అనే పాస్టరు నిర్మిస్తున్నారు. దీని విషయంలో ఇంతకు ముందే హైకోర్టు ద్వారా స్టే ఆర్డర్ ఇచ్చిన ప్పటికీ మళ్లీ ఇప్పుడు తిరిగి ఆ నిర్మాణాన్ని చేపట్టారు. ఆ చుట్టూ గ్రామంలో ఎలాంటి క్రైస్తవులు లేనప్పటికీ కావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఈ నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. అక్కడ ఉన్నచర్చికిఎలాంటిఅనుమతులు రిజిస్ట్రేషన్ అలాట్మెంట్ లేనప్పటికీ చర్చి నిర్మించి ఇప్పుడు మళ్లీ ఈ కట్టడాన్ని నిర్మిస్తునప్పటికీ స్థానికంగా ఉన్న సెక్రెటరీ ఎమ్మార్వో ఎవరు కూడా స్పందించడం లేదని హైకోర్టు ఉత్తర్వులను కూడా పట్టించుకోకుండా మళ్ళీ నిర్మాణం చేపడుతున్న ఆ పాస్టర్ దేవ సహాయం పై చర్యలు తీసుకోవాలని, ఆ కట్టడాన్ని తొలగించాలని కలెక్టర్ కి శుక్రవారం విన్నవించారు. అలా జరగని పక్షంలో తీవ్రమైన ఉద్యమం వర్ని కేంద్రంగా జరుపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పటేల్ ప్రసాద్, పిట్ల స్వామి, పార్వతి మురళి, బోత్ కిషన్, భాస్కర్, తదితరులు, పాల్గొన్నారు.

దంతవైద్యుల దినోత్సవం.. డాక్టర్ రక్షితా పాటిల్ సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ రక్షిత పాటిల్ మాట్లాడుతూ.. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండి, ఉదయం, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ టూత్ పేస్ట్ ఉపయోగించాలని, ఇది దంతక్షయాన్ని నివారించడంలో సహాయపడుతుంది అని ఆమె పేర్కొన్నారు. దంతాల మధ్య చిక్కుకున్న ఆహార పదార్థాలను తొలగించడానికి ఫ్లాసింగ్ చాలా ముఖ్యం అని,తీపి పదార్థాలు, శీతలా పానీయలు ఎక్కువగా తీసుకోకుండా ఉండాలని ఆమె సూచించారు. ఆరు నెలల కోసారి దంత పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. నోటిని ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఈ సూచనలను పాటించడం ద్వారా మీరు మీ దంతా లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని ఆమె తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడపడుచులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తూ ముందుకు వెళుతున్నారని, స్త్రీ లేనిదే జననమే లేదని ... భూదేవి అంత ఓర్పు ఉన్న ఆ స్త్రీ మూర్తికి మనం ఏమి ఇచ్చినా కూడా రుణం తీర్చుకోలేమని అన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణా రావు మాట్లాడుతూ మహిళలందరూ తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..

మాదిగల ఆత్మగౌర మహా ప్రదర్శనను జయప్రదం చేయండి.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నియోజకవర్గ స్థాయిలో మధిర లో జరగబోయే మాదిగల ఆత్మగౌర మహాప్రదర్శన మధ్యాహ్నం 3 గంటలకు వైయస్సార్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనను నిర్వహించటం జరుగుతుంది .కావున చింతకాని మండల కేంద్రంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చింతకాని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ కోరినారు.

బోనాలు సమర్పించిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మధిర నియోజకవర్గం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ గుడి ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా బోనాలు ఎత్తుకుని గ్రామ దేవతలకు సమర్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క . అనంతరం బొడ్రాయి ప్రతిష్టా పూజా యాగశాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మూసాపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు.. బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మూసాపేట వై జంక్షన్ వద్ద అభినందన్ గ్రాండ్ హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్థ అధ్యక్షురాలు అరుణ ను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టే లేదు, ఆకాశం సగం అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన కార్మికుడు దూర్యోధన కుటుంబానికి ఆర్థిక సహాయం

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో కట్టెల మండిలో గత కొన్ని సంవత్సరాలుగా కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గర శ్రీకాకుళానికి చెందిన కార్మికుడు దుర్యోధన అక్కడ పని చేశారు. కట్టెల మండిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో దుర్యోధన అనే కార్మికుడు మరణించడం జరిగింది... మరణించిన కార్మికుడు దుర్యోధన కుటుంబ సభ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన రవిసింగ్ మియాపూర్ కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి చనిపోయిన దుర్యోధన కుటుంబానికి ఏలాంటి ఉపాధి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఎలాగైనా తగిన ఆర్థిక న్యాయం జరగాలని ఆ కుటుంబానికి, మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులున్నారు..

మహాలక్ష్మి మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

- సీనియర్ గ్రామా దీపికలకు మండల సమైక్య కార్యదర్శులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మహాలక్ష్మి మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తూ వారికి అనేక ప్రోత్సాహకాలను ఇవ్వటం జరుగుతుందని కాబట్టి మహిళలందరూ సంఘటితంగా సంఘాల బలవపేతానికి కృషి చేస్తూ మహిళలు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొంది స్వశక్తితో వ్యాపారవేత్తలుగా ఎదిగి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని తద్వారా సమాజంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా చేపట్టిన మహిళా సమైక్యల బలోపేతానికి ఆర్టీసీ బస్సులను ఇవ్వటం జరుగుతుందని చంద్రుగొండ మండలం కు బస్సును కేటాయించడం జరిగిందని దానిలో సి.ఐ.ఎఫ్ నిధి ద్వారా 30 లక్షల రూపాయలు మండల సమైక్య ద్వారా 3 లక్ష రూపాయలు మొత్తం 33 లక్షల రూపాయలతో ఒక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బస్సు ద్వారా మండల సమైక్యకు ప్రతినెల రూపాయలు 77220 ఆదాయం చేకూరుతుందని తెలిపారు. అనంతరం మండల సమైక్య కార్యదర్శి పి ఉషారాణి గత కొంత కాలం వరకు గానుగపాడు జయం గ్రామ సమైక్య (వి.వో.ఏ) గ్రామ దీపిక సేవలందించిన సీనియర్ గ్రామ దీపిక కె. సీతను మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. గ్రామ దీపికలను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.సి లు మల్సూర్,చింతయ్య అకౌంటెంట్ అఖిల వి.వో.ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేటలో చేతి పంపు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సీతంపేట గ్రామంలోని కాలనీలో త్రాగునీటి అవసరాల దృష్ట్యా గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో చేతి పంపు బోరింగ్ ని ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రవం లో మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, పాస్టర్ లు ఎర్నెస్ట్ పాల్ గారు, బర్నా బాస్ , మాజీ వార్డ్ మెంబర్ నారపోగు వెంకటేశ్వర్లు,గ్రేస్ సంస్థ సభ్యులు నరేష్, జాన్,నారపోగు శేఖర్ మరియు గ్రామ పెద్దలు బలుగూరు నాగేశ్వరరావు, శానం సూరయ్య,నారపోగు వీరబాబు మరియు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దేశాల అభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం..

స్త్రీ లేనిదే సమాజం ముందుకు నడవదు...

అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు..

-బాలానగర్ సీఐ నర్సింహారాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ శ్రీ శ్రీ నగర్ సీఐటీయూ భాస్కర్ రావు భవన్ లో అంతర్జాతీయ శ్రమిక మహిళా దినోత్సవలసందర్భంగా మహిళా కార్మికుల ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ సెమినార్ కీ ముఖ్య వక్తగా బాలానగర్ సీఐ నర్సింహారాజు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల అభివృద్ధి లో మహిళ పాత్ర కీలకం , మార్పు అనేది ఎక్కడ నుండో కాదు మన ఇంటి నుండే మొదలు కావాలని అన్నారు. మహిళా లు అన్ని రంగాలలోకీ రావాలని అన్నారు. మన కడుపు లో పుట్టిన అమ్మాయి అయినా, అబ్బాయి అయినా ఇద్దరినీ ఒకే లా పెంచాలని అన్నారు. ఇద్దరికీ సమాజం యొక్క పరిస్థితి లు చెప్పుతూ ఉండాలి అని అన్నారు. లింగ వివక్ష కు అవకాశం ఇవ్వకూడదు అని అన్నారు. అనంతరం శ్రామిక మహిళాలకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైథున్, సంగీత, అంబికా, లక్ష్మి సౌజన్య, శిరీష, జి. సుగుణ, ధర్మ రావు, స్వర్ణ, కవిత, మంజుల, సౌగభ్యమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు..

ఆశ వర్కర్‌పై అత్యాచార నిందుతునీపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి..

ఎన్నిసార్లు పిర్యాదు చేసినా స్థానిక పోలీస్‌లు పట్టించుకోక పోవడం బాధాకరం.. : సీఐటీయూ ఐలపూరం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీ శ్రీ నగర్ నుండి ప్రశాంత్ నగర్ వరకు మహిళా కార్మికుల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచారం చేసిన నుండితున్ని కఠినంగా శిక్షించాలని అతని పై ఎస్ సి,ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి కేసు నమోదు చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితురాలుకు మద్దత్తు గా నిలవాలని అన్నారు. స్థానిక పోలీస్ పై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఎన్నిసార్లు పిర్యాదు చేసినా స్థానిక పోలీస్ లు పట్టించుకోక పోవడం బాధాకరం అని ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైథున్, సంగీత, అంబికా, లక్ష్మి సౌజన్య, శిరీష, జి. సుగుణ, ధర్మ రావు, స్వర్ణ, కవిత, మంజుల, సౌగభ్యమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ

మృతుడి పార్థివదేహానికి నివాళులు

వర్ధన్నపేట,07మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కనూరు కుమారస్వామి శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతుడి స్వగృహణికి చేరుకొని పార్థివదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కదం మహేందర్, దామెరగాని స్వామి, దేవరాజ్, కమ్మగోని రవి, ఆంజనేయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

- ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు..!
- దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ స్థానిక కార్పొరేటర్ స్వరూపరాణి, సుధారెడ్డి

హనుమకొండ,07మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి చెంది ఇద్దరి అంధులకు వెలుగు ప్రసాదించిన సంఘటన హన్మకొండ జిల్లాలోని 100ఫిట్ రోడ్డులోని అమరావతి నగర్ కు చెందిన బవిరిశెట్టి సోమలింగం ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారిని ఉన్నత శిఖరాలు చేరడానికి సహకరించి, చివరికి అనారోగ్యంతో మృతి చెంది తన నేత్రాలు ఇద్దరి అందులకు వెలుగు ప్రసాధించాలన్న సంకల్పంలో వారి కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్, రవి, కొడళ్లు కరుణ, శ్వేత, స్వప్న లు సోమలింగం నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి, వారికి వెలుగులు ప్రసాదించి, మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు. వారి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరకు లింగమూర్తి అవగాన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించారు. భార్య అనంతమ్మ, కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్, రవి, కొడళ్లు కరుణ, శ్వేత, స్వప్న లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు లు అభినందించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

వర్ధన్నపేట,07మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నిమ్మనబోయిన రమేష్ (38) పండ్ల వ్యాపారం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ద్విచక్రవాహనం పై ఇంటి నుంచి వరంగల్ దవాఖానకు పోతుండగా, ఐనవోలు మండలం పంథిని గ్రామ సమీపంలో బైక్ ను కారు ఢీ కొట్టడంతో తీవ్రగాయాలు కావడంతో దవాఖాన కు తీసుపోతుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 08-03-2025

ప్రమాదం ఏదైనా ప్రాణ రక్షణ ఇక్కడే..!

- అత్యవసర సర్జరీల్లో అగ్రగామి శ్రీ కృష్ణా హాస్పిటల్
- డా.రమేష్ కళ్యానపు ఎం.ఎస్,జనరల్, లాప్రోస్కోపిక్, ఎండోక్రైనాలజీ సర్జన్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జనరల్, లాప్రోస్కోపిక్, ఎండో క్రైనాలజీ ,సర్జరీ, గైనకాలజీ, న్యూరో, యూరాలజీల విభాగంలో ఖమ్మం జిల్లాలోని శ్రీ కృష్ణ హాస్పిటల్ అగ్రగామిగా ఉంటూ అద్భుతమైన అత్యున్నతమైన వైద్య సేవలు అందిస్తున్నదని ప్రముఖ జనరల్ మరియూ లాప్రోస్కోపిక్,ఎండోక్రైనాలజీ సర్జన్ డాక్టర్ రమేష్ కళ్యానపు అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణా హాస్పిటల్ లో అనేక రకాల సర్జరీలు మరియూ అనేక రకాల ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర సేవలు అందిస్తూ సురక్షితమైన సర్జరీలకు కేరాఫ్ అడ్రస్ గా శ్రీ కృష్ణ హాస్పిటల్ నిలుస్తుందని డాక్టర్ రమేష్ తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు అందుబాటు ధరలతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తమ హాస్పిటల్ లో స్త్రీ మరియు ప్రసూతి వైద్య సేవలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. వివిధ కారణాలతో హాస్పిటల్ కి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలను అతి తక్కువ ధరకే అందిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా శరీరంలో కణితులు, గడ్డలు పుండ్లు, అపెండిసెక్టమి,హిస్తే క్టమి, సెక్షన్ హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, మరియు జీర్ణాశయ సమస్యలు, గైనకాలజీ, ఎండోక్రైనాలజీ సమస్యలకు శస్త్ర చికిత్సలు హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా పాయిజనింగ్, తేలు, లేదా పాముకాటు, కామెర్ల సమస్యలు, లివర్, సమస్యలు ఇతర సమస్యలకు శ్రీ కృష్ణా హాస్పిటల్ లో అత్యాధునిక వైద్యం కలదని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

నేడే జాతీయ లోక్ అదాలత్

జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి

సురేష్ సెక్రెటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా, శనివారం అనగా8 న మహబూబాబాద్ జిల్లాకోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అదేశాలమేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ హాజరైయ్యారు.

కోనారెడ్డి చెరువుని సర్వనాశనం చేసిందే బిఆర్ఎస్

- కబ్జాలపై చర్యలు తీసుకోకుండా ఆపిందెవరు..?
- ఉన్నమాట మాట్లాడ్డానికి వార్డు సభ్యులుగా గెలవాలా..?
- ఎవరి స్థాయి ఏంటో వర్ధన్నపేట ప్రజలందరికి తెలుసు
- రైతుల రక్తం తాగిన వారే ప్రేమ ఒలకబోయడం విడ్డూరం
- భూ దందాలు చేసిన అక్రమార్కుల ఆరోపణలు సిగ్గు చేటు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం

వర్ధన్నపేట,07మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

గత పాలకుల అక్రమాలు, అన్యాయాలు ప్రజలకు చెప్పడానికి పదవులే కావాలనే సిద్ధాంతం బిఆర్ఎస్‌లో ఉందేమోగాని, నిత్యం ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీలో లేదనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేర అడ్డగోలు అక్రమాలు చేసిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ నేతలపై చిల్లర మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలో వర్ధన్నపేటతో పాటు చుట్టు పక్క గ్రామాలకు జీవనాధారమైన కోనారెడ్డి చెరువును అక్షయపాత్రగా మార్చుకుని ప్రతి ఏడు కోట్ల రూపాయల కేటాయింపులు చేసి అభివృద్ధి పేర అడ్డగోలు పనులు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. మండలంలో ఆకేరు వాగుతో పాటు ఇతర ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు వర్ధన్నపేట ఆకేరు వాగు వద్ద నిర్మించిన చెక్ డ్యాంను సరైన ప్రణాళికతో నిర్మించకపోవడం వలన ప్రతిసారి చెక్ డ్యాం పక్కన కోతకు గురౌతున్న పరిస్థితి బిఆర్ఎస్ నేతల కళ్లకు కనిపించడం లేదా....? అని విమర్శించారు. దాంతో పాటు బ్రిడ్జీలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు దమ్ముంటే ల్యాబర్తి గ్రామంలో ప్రారంభించిన బ్రిడ్జి పనులు ఒక్కసారి వెళ్లి చూసి రావాలని అన్నారు. కోనాపురం చెరువు కబ్జా చేసిన వారే మాట్లాడుతున్నారని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా ఆ కబ్జాదారులపై చర్యలెందుకు తీసుకోలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. కోనారెడ్డి చెరువును సర్వనాశనం చేసి కట్ట తెగేలా చేసి రైతుల మీద ప్రేమ ఒలకబోసే ముందు కోనారెడ్డి చెరువు తెగి వందల ఎకరాల్లో పంటను కోల్పవడమే కాకుండా ఇసుక మేటలు పెట్టి వ్యవసాయానికి పనికి రాకుండా తయారైన భూములకు సంబంధించిన రైతులను ఏ మాత్రం ఆదుకున్నారో దమ్ముంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. ధరణి పేర వేలాది ఎకరాల భూములను మాయం చేసి ఎస్సీ, ఎస్టీ ప్రజల భూములను అభివృద్ధి పేర లాక్కుని బీదల కడుపు కొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల వద్ద చెంచాలుగా చెలామణి అయ్యే నేతలు అధికారం కోల్పోయే సరికి రైతుల పాట పాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఐపిఎల్ సందడి

ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సందడి ప్రారంభమైంది. ఈ సీజన్‌లో ఉప్పల్ వేదికగా 9 మ్యాచ్‌లు జరుగనున్నాయి. హెూం గ్రౌండ్ హైదరాబాద్‌లో సన్‌రైజర్స్ ఏడు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. దీంతో పాటు ఉప్పల్ స్టేడియంలో మరో రెండు నాకౌట్ మ్యాచ్‌లు కూడా జరుగనున్నాయి. కాగా, ఇప్పటికే సన్‌రైజర్స్ ఆటగాళ్లు ఉప్పల్‌లో ప్రాక్టీస్ ప్రారంభించారు. దీంతో ఉప్పల్‌లో సందడి వాతావరణం కనిపిస్తోంది. యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు ఉప్పల్‌లో సాధాన మొదలు పెట్టారు. మార్చి 23న ఉప్పల్‌లో సన్‌రైజర్స్ తన తొలి మ్యాచ్‌ను ఆడనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఈ పోరు జరుగనుంది. లీగ్ దశలో హైదరాబాద్‌లో ఏడు మ్యాచ్‌లు జరుగనున్నాయి. కిందటిసారి సన్‌రైజర్స్ మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ ట్రోఫీని సాధించే అవకాశాన్ని తృటిలో చేజార్చుకుంది. ఈసారి మాత్రం ఎలాగైనా కప్పును సొంతం చేసుకోవాలని భావిస్తోంది.

శరవేగంగా ఏర్పాట్లు..

ఐపిఎల్ కోసం ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. కిందటిసారి తలెత్తిన పొరపాట్లకు ఈసారి తావులేకుండా చూడాలని హెచ్‌సిఎ భావిస్తోంది. ఇప్పటికే సన్‌రైజర్స్ యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపిన హెచ్‌సిఎ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. మ్యాచ్‌లను చూసేందుకు వచ్చే అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హెచ్‌సిఎ చర్యలు చేపట్టింది. టికెట్ల అమ్మకాల్లో అక్రమాలు జరుగకుండా తగు జాగ్రత్తలను తీసుకొంటోంది. ఇప్పటికే ఈ విషయంలో సన్‌రైజర్స్‌యాజమాన్యంతో హెచ్‌సిఎ ఒక అవగాహనకు వచ్చింది. టికెట్ల అమ్మకాల్లో అక్రమాలకు తావులేకుండా చూడాలని జగన్‌మోహన్ రావు సన్‌రైజర్స్ యాజమాన్యాన్ని కోరారు. స్టేడియంలో ఉన్న లోపాలను సరిదిద్ది మ్యాచ్‌ల ఆరంభం నాటికి దాన్ని సుందరంగా ముస్తాబు చేసేందుకు హెచ్‌సిఎ నడుంబిగించింది. ఇదిలావుంటే ఐపిఎల్ కోసం ఇప్పటికే క్రికెటర్లు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉప్పల్‌లో ముమ్మర సాధన కూడా చేస్తున్నారు. ఛాంపియన్స్‌ట్రోఫీ ముగిసిన వెంటనే మిగిలిన క్రికెటర్లు కూడా హైదరాబాద్‌కు చేరుకునే అవకాశాలున్నాయి.

ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డిఎ

(మొదటి పేజీ తరువాయి)..

మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, తాను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు.

పడవ బోల్తా.. 186 మంది గల్లంతు

యెమెన్, జిబౌటి జలాల్లో ఆఫ్రికా నుంచి వలసదారులతో ప్రయాణిస్తున్న నాలుగు పడవలు రాత్రిపూట బోల్తా పడ్డాయని ఐక్యరాజ్యసమితి వలస సంస్థ శుక్రవారం తెలిపింది. కనీసం ఇద్దరు మరణించగా, 186 మంది గల్లంతయ్యారని వెల్లడించింది. ఇద్దరు నౌకా సిబ్బందిని రక్షించగా, 181 మంది వలసదారులు, ఐదుగురు యెమెన్ సిబ్బంది కనిపించకుండా పోయారని ఆయన అసోసియేటెడ్ ప్రెస్‌కు తెలిపారు.

అసెంబ్లీకి వస్తా.. కాంగ్రెస్‌ను ఎండగడతా

(మొదటి పేజీ తరువాయి)..

పోరాడదామని పార్టీ నేతలతో అన్నారు. బీఆర్ఎసపార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ సమాజం గర్వపడేలా రజతోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వరంగల్‌లో ఏప్రిల్ 27న 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని పేర్కొన్నారు. బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని చెప్పారు. అందుకోసం త్వరలో కమిటీలను వేయనున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కమిటీలు..

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కేసీఆర్ పేర్కొన్నారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీలో యువత, మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వమున్నా తెలంగాణకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాయని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయ పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతోందని, ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని కేసీఆర్ పేర్కొన్నారు.

రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ..!

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఎవరిని బరిలో దించాలన్న దానిపై జరిగిన చర్చలో ప్రధానంగా సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, దాసోజు శ్రవణ్ పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఇందులో ఇద్దరిని పోటీలో నిలబెట్టే అవకాశం ఉంది. ఆ ఇద్దరు ఎవరనేది కేసీఆర్ త్వరలో ప్రకటిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

సావిత్రమ్మ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు

సావిత్రి బాయి పూలే వారసురాలు డాక్టర్ రజిని రుద్రమ

- మహిళల ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి
- క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన
- మహిళా సాధికారతలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో ఎన్నో అవమానాలు, ఆటుపోట్లు

హైదరాబాద్,07మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక వేత్త సావిత్రి బాయి పూలే వారసురాలుగా డాక్టర్ రజిని రుద్రమ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. సావిత్రమ్మ ఆశయ సాధనే ధ్యేయంగా డాక్టర్ రజిని రుద్రమ ముందుకు సాగుతూ మహిళా సాధికారత దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతూ రజిని రుద్రమ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎన్నో ఆటుపోట్లు అవమానాలు ఎదుర్కొని సమాజంలో స్త్రీలకు తగిన గుర్తింపు తెచ్చేందుకు కృషి చేసిన సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని డాక్టర్ రజిని రుద్రమ సావిత్రమ్మ బిరుదునే తను క్రాంతిజ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి పల్లెల్లో వుండే మహిళలు, యువతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంత మహిళలు, యువతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకుగాను గ్రామాల్లో ఉచితంగా కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించి వివిధ సంస్థలకు యూనిఫామ్స్ కుట్టే విధంగా మహిళలను, యువతులను ప్రోత్సహిస్తూ మహిళా సాధికారత దిశగా కృషి చేశారు. కరోనా మహమ్మారి విజ్రుంభిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ కారణంగా ఎంతోమంది ఉపాధి కోల్పోయి దుర్భార జీవితాలను గడుపుతున్న తీరును నిశితంగా పరిశీలించి ఆయా ప్రాంతాలను పర్యవేక్షించిన రజిని రుద్రమ ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా తనకు వచ్చే వేతనాన్ని సైతం వెచ్చిస్తూ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. అదేవిదంగా నాటి నుండి నేటి వరకు తన కుటుంబ అవసరాలకంటే నిరుపేదలకు సేవ చేయడమే తన లక్ష్యంగా మార్చుకొని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాలలోని మహిళలకు చేయూతను అందిస్తూ క్రాంతిజ్యోతి రుద్రమగా పేరుగాంచారు. మహిళా సాధికారత లక్ష్యంగా ఏర్పాటు చేసిన తన స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు ఎంతోకొంత ఉపాధి కల్పించాలని తపించిన తరుణంలో ఎన్నో అవమానాలు, ఆటుపోట్లు ఎదుర్కొని అనేక ఇబ్బందులు పడ్డా... మొక్కవోని దీక్షతో మహిళా సాధికారతే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇప్పటికి నిమగ్నం అయ్యారు. అవమానాలు ఆటుపోట్లే ఆశీర్వాదాలుగా మలుచుకొని ప్రజల పై తనకున్న మమకారాన్ని చాటుకోవడంలో ఏ మాత్రం వెనుకాడక తన మానవత్వాన్ని చాటుకుంటున్న రజిని రుద్రమను పలు సంస్థలు వివిధ రకాల అవార్డులు అందజేసి, డాక్టరేట్ పట్టాను సైతం అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ

అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వ కార్యక్రమాలలో మహిళలను భాగస్వాములు చేస్తూ తను సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ రజిని రుద్రమ చేస్తున్న సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలే కాకుండా రాజకీయ పదవుల్లో సైతం మహిళలు పై చేయి సాధించాలనే విధంగా ఎంతో కృషి చేస్తూ రాజకీయంగా కూడా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని పొందారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999